## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



5

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
మంగళవారం 04 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలుకు పూనుకోవాలి

- సిపిఎం నేతలు తమ్మినేని, జాన్ వెస్లీ, ఎస్.వీరయ్య, జూలకంటి






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకు పూనుకోవాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎస్.వీరయ్యలు అన్నారు. సోమవారం ఖమ్మం సుందరయ్య భవనం నందు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి.జహంగీర్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి ఖమ్మం-వరంగల్-నల్గొండ జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇబ్బడిముబ్బడిగా హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలులో మొండిచేయి చూపిస్తుందని అన్నారు. 2 లక్షల రూ.ల రుణమాఫీ హామీని పూర్తిస్థాయిలో అమలు మిగతా 2లో..



## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి**

అర్హులైన ప్రతీ జర్నలిస్టుకి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, మిగతా 2లో..

## స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపు అంశం మా దృష్టిలో ఉంది

- జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- భూ బదలాయింపునకు మార్గాలను అన్వేషిస్తున్నాం
- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

2





## తొమ్మిది మంది ప్రొబేషనరీ ఎస్సైలకు పోస్టింగ్

4

## వైభవంగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ప్రారంభం

4



## అర్హులైన జర్నలిస్టులందరికీ
# ఇళ్ల స్థలాలు

(మొదటిపేజీ తరువాయి..)

హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

## మల్లీడి నరసయ్య మృతి

- మాజీ ఎంపీ నామ సంతాపం





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామ వాస్తవ్యులు మల్లీడి వెంకన్న తండ్రి %d% మద్దులపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మల్లీడి అరుణ గారి మామ నరసయ్య సోమవారం ఉదయం పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మల్లీడి వెంకన్నను చరవాణిలో పరామర్శించి, వారి తండ్రి మృతిపట్ల సంతాపం తెలిపారు. మల్లీడి నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మల్లీడి వెంకన్నకు పలువురు పరామర్శ :: మల్లీడి నరసయ్య పార్థివ దేహాన్ని బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వరప్రసాద్ ముదిగొండ మాజీ ఎంపీపీ హరిప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, వాకదాని కోటేశ్వరరావు తో పలువురు బిఆర్ఎస్ నాయకులు సందర్శించి ఘనంగా నివాళ్ళు అర్పించి, అనంతరం మల్లీడి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వెంకటేశ్వర్లు చిత్రపటానికి ఎమ్మెల్సీ తాతా మధు నివాళులు...



కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం అగ్రహారం గ్రామంలో వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమం హాజరైన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, తదితరులు ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ ఎంపీటీసీ బొజ్జూరి రాంరెడ్డి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలుకు పూనుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

చేయలేదని వారన్నారు. ఎటువంటి కండీషన్లతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి 2 లక్షల రుణమాఫీని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే అమలు చేసినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి 12 వేల రూ.ల చొప్పున తక్షణమే ఇవ్వాలని అన్నారు. గ్రామస్థాయిలో దరఖాస్తులు తీసుకొని అమలులో వచ్చే సరికి ఉపాధిహామీ పనికి లింకుచేసి వేలాది మంది లబ్ధిదారులను అనర్హత కింద తేల్చారని, తక్షణమే ఉపాధిహామీ పనులతో సంబంధం లేకుండా పథకాన్ని అమలు చేయాలన్నారు. పట్టణాల్లో మున్సిపల్ ఏరియాల్లో భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ ఈ పథకాన్ని అందజేయాలన్నారు. హామీలు ఇవ్వడమే తప్ప, అమలులో చూసే సరికి ఏరు దాటే వరకు ఓడ మల్లయ్య, ఏరు దాటాక బోడ మల్లయ్య అన్న చందంగా కాంగ్రెస్ తీరుందని విమర్శించారు. గత ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాల అమలులో ఇదే తీరున వ్యవహరించి ఓటమి చవిచూసిందని గుర్తు చేశారు. రైతు భరోసా ద్వారా ఎకరానికి 15 వేల రూ.ల వాగ్దానం నిలబెట్టుకోవాలని, రెండు పడకల గదులను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తగిన కేటాయింపులు చేయలేదు. అయినా బిఆర్ఎస్, కాంగ్రెస్ మొక్కుబడిగా కార్యక్రమాలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రంతో రాజీ ధోరణి, అలసత్వం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపైన పోరాటానికి ముందుకు రావాలని సిపిఎం పార్టీ దీనికి పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. రాబోయే కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళనా పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఎం.డి.అబ్బాస్, మల్లు లక్ష్మీ, నున్నా నాగేశ్వరరావు, నాయకులు ఎం.సాయిబాబు, మచ్చా వెంకటేశ్వర్లు, సాదుల శ్రీనివాస్, ఎం.సుధాకర్ రెడ్డి, బందు సాయిలు, బీరెడ్డి సాంబశివ, జి.ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపు అంశం మా దృష్టిలో ఉంది

- జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
- భూ బదలాయింపునకు మార్గాలను అన్వేషిస్తున్నాం
- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ ప్రతినిధి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లాలోని మూడు ప్రధాన జర్నలిస్ట సంఘాలు, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసింది. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు మీద సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ జీవోలు, సొసైటీ ఏర్పాటు, సుప్రీంకోర్టు తీర్పు వంటి అంశాలను ఈ సమావేశంలో జర్నలిస్టు బృందం ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్



కు సవివరంగా తెలియజేశారు. రాష్ట్రవ్యాప్త జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించ చాలనే ప్రభుత్వ సంకల్పాన్ని అభినందిస్తూనే, త్వరితగతిన, మొదటి ప్రాధాన్యతలో ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్లు, సొసైటీ ప్రతినిదుల బృందం అడిషనల్ కలెక్టర్ ను కోరింది. రాష్ట్ర వ్యాప్త పాలసీ తో పాటు, ఖమ్మంలోని స్తంభాద్రి జర్నలిస్ట్ సొసైటీ అంశంలో కూడా న్యాయ నిపుణులతో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మూడు యూనియన్లు, హౌసింగ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. స్తంభాద్రి జర్నలిస్ట్ సొసైటీ భూ కేటాయింపులకు, సుప్రీంకోర్టు తీర్పులకు సంబంధం లేదన్న జర్నలిస్టు ప్రతినిధుల బృందం వాదనను కూడా పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. స్తంభాద్రి సొసైటీకి భూమి బదలాయింపు జరిపే దశలో ప్రక్రియ నిలిచి ఉన్నదని , వెంటనే జిల్లా అధికారులు, ప్రభుత్వ పెద్దలతో చర్చించి సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. న్యాయ నిపుణుల సలహా, ప్రభుత్వ అనుమతితో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని త్వరితగతన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐ జే యు ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవికుమార్, స్తంభాద్రి సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఫెడరేషన్ నాయకులు రాము పాల్గొన్నారు.

## కళ్యాణపు సాంబశివరావుకు బీఆర్ఎస్ నేతల నివాళులు...

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం నగరం 12వ డివిజన్ కు చెందిన కళ్యాణపు సాంబశివరావు ఈరోజు గుండెపోటుతో హఠాన్మరణం చెందగా, సాంబశివరావు పార్థివదేహానికి నివాళులర్పించి, సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్ కూరాకుల వలరాజు, ముత్యాల వెంకటప్పారావు, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# హరిప్రియ సీడ్స్ ప్రదర్శన గ్రాండ్ సక్సెస్

- ఏపీ, తెలంగాణ రాష్ట్రాలనుండి తరలివచ్చిన రైతులు
- అధిక దిగుబడి సాధించిన రైతు పాపిరెడ్డికి సన్మానం
- వ్యవసాయ ప్రదర్శనతో సందడిగా మారిన మిర్చి పొలాలు
- మక్కపేట శ్రీ శ్రీనివాస సీడ్స్‌కు అన్నదాతల అభినందనలు



**వత్సవాయి, కెరటం న్యూస్ ప్రతినిధి**

నల్లి తెగులు... వైరస్.. తెల్ల దోమ... కొమ్మకుల్లుడు... లాంటి వైరస్ తెగుళ్లను



తట్టుకొని నాంగువు సీడ్స్ వారి హరిప్రియ హైబ్రిడ్ మిర్చి విత్తనాలు సంచలన దిగుబడులు సాధిస్తున్నాయని ఆ సంస్థ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు... హరిప్రియ సీడ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికృత డీలర్... ఎన్టీఆర్ జిల్లాలోని వత్సవాయి మండలం మక్కపేట శ్రీ శ్రీనివాస సీడ్స్ అధినేత ధారబోయిన వీరబాబు అన్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం చిట్యాల గ్రామంలో హరిప్రియ హైబ్రిడ్ మిర్చి సాగుచేసిన వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సరిహద్దు మండలాల రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హరి ప్రియ మిరప సీడ్స్ రైతులకు నమ్మకమైన దిగబడిన సాధిస్తుందన్నారు. ఈ విత్తనాలు సాగుచేసి అత్యధిక దిగుబడి సాధిస్తున్న రైతు మారెళ్ళ పాపిరెడ్డి కి ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏ ఎస్ ఎం సునీల్.. రైతులు.. మారెళ్ళ సూరారెడ్డి.. నూకల లక్ష్మణరావు, కర్నాటి అప్పారావు, కర్నాటి



శంకర్రావు, దోసపాటి కృష్ణ, పల్లెబోయిన నాగేశ్వరరావు, కోనంగి శ్రీను, గింజుపల్లి వీరబాబు, అలస్కాని నవీన్, కామినేని రమణ, నీలకంఠం రామబ్రహ్మం, మునగాల గణపతి, మలీదు వెంకటేశ్వర్లు, తేలు కుంట్ల గురవయ్య, బ్రహ్మారెడ్డి, పశువుల నరసింహారావు, నలగొర్ల లక్ష్మీనారాయణ, కొండబోలు నరసింహారావు, మర్రి జానయ్య, సంస్థ సిబ్బంది దంతమల్ల వంశీ, మన్నెపల్లి గోపి, సైదేశ్వర రావు, నరేష్, ఉద్దండు, తదితరులు పాల్గొన్నారు.

**అధిక దిగుబడి సాధించిన రైతు పాపిరెడ్డికి సన్మానం**

సోమవారం వత్సవాయి మండలం చిట్యాల గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస సీడ్స్ మక్కపేట వారి సారథ్యంలో నాంగువు సీడ్స్ వారి హరిప్రియ అనే హైబ్రిడ్ మిర్చి సాగును చేపట్టి అధిక దిగుబడులు సాధించిన చిట్యాల గ్రామానికి చెందిన రైతు పాపిరెడ్డికి శ్రీ శ్రీనివాస సీడ్స్ అధినేత దారబోయిన వీరబాబు ఆధ్వర్యంలో రైతుకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. హరి ప్రియ సీడ్స్ సాగు చేయటం తన అదృష్టమని అన్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో వైరస్ తెగుళ్లు మిర్చిని అతలాకుతలం చేస్తున్నా తను సాగుచేసిన హరిప్రియ సీడ్స్ ఎలాంటి చీడపీడలు లేకుండా దీటుగా పెరుగుతోందని, మంచి నాణ్యమైన దిగుబడులు లభిస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. నాంగువూ సీడ్స్ సంస్థ జోనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, శ్రీ శ్రీనివాస సీడ్స్ అధినేత దారబోయిన వీరబాబు మాట్లాడుతూ... రాబోవు సీజన్లో రైతులకు సరిపడా హరిప్రియ విత్తనాలు అందజేస్తామని కావలసినవారు వత్సవాయి మండలం మక్కపేటలోని శ్రీ శ్రీనివాస సీడ్స్ దుకాణాన్ని సంప్రదించాలని తెలిపారు. కేవలం బ్రాండెడ్ విత్తనాలకు కేరాఫ్ గా శ్రీ శ్రీనివాస సీడ్స్ నమ్మకంగా రైతులకు సేవ చేస్తుందని తెలిపారు.

**వ్యవసాయ ప్రదర్శనతో సందడిగా మారిన మిర్చి పొలాలు**

చిట్యాల గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనలో వందలాది మంది రైతులు వివిధ ప్రాంతాల నుండి తరలి రావడంతో మిర్చి క్షేత్ర ప్రదర్శన సందడిగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి సమీప మండలాల రైతులు పాల్గొనడంతో పాటు హరిప్రియ సీడ్స్ దిగుబడు దిగుబడులను చూసి హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులకు శ్రీ శ్రీనివాస సీడ్స్ అధినేత ధారబోయిన వీరబాబు మంచి నాణ్యమైన విందు భోజనం ఏర్పాటు చేశారు.





## మల్లిడి నర్సయ్యకు నివాళులర్పించిన తాతా మధుసూదన్, సండ్ర



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

కూసుమంచి మండలం చెగోమ్మ గ్రామంకు చెందిన మల్లిడి వెంకన్న నాన్నగారైన మల్లిడి నరసయ్య తెల్లవారు జామున స్వర్గస్తులైన విషయాన్ని తెలుసుకొని నేడు వారి స్వగృహంలో భౌతికయాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులర్పించి, వారి కుమారులైన మల్లిడి రామలింగయ్య, మల్లిడి వెంకన్న, సత్యనారాయణ లను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కొప్పుల ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, వద్యా బాలకృష్ణ, శ్రీను, జీవన్, వద్యా రాజేష్, సతీష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే: ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందేనని బిసి సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన బీసీ కులస్తుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కుల గణన లో బీసీ లు 56 శాతం పైగా గతంలో మాట ఇచ్చిన ప్రకారం 42శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు జరపాలని కోరారు.అనంతరం కురాకుల నాగభూషణం మట్లాడుతూ ఈ సమాజంలో ఇంకా బీసీ ల పట్ల వివక్ష కొనసాగుతుందని, కులగణన ప్రకారం,కులాల నిష్పత్తి ప్రకారం వారికి రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు.బొమ్మా రాజేశ్వర రావు మాట్లాడుతూ రాజకీయాల్లో,వ్యాపారాల్లో అన్ని రంగాల్లో కూడా బీసీల పట్ల చిన్న చూపు తగదని, అన్ని పార్టీలు బిసిలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.బీసీ నాయకులు కత్తి నెహ్రూ మాట్లాడుతూ 13 శాతం వున్న అగ్ర కులాల్లో ఆర్థికంగా వెనక బడిన వారికి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం దారుణమని, వెంటనే ఈ.డబ్ల్యూ.ఎస్.రిజర్వేషన్ ను తొలగించాలని కోరారు.కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖమ్మం లో బీసీ గర్జన దిశగా అన్ని బీసీ సంఘాలను సంసిద్ధత చేయాలనికోరారు.అనంతరం నాయకులందరూ అన్ని పార్టీలను,కుల సంఘాలను పిలిచి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు విస్తృత స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశం జరపాలని అనంతరం వివిధ కులసంఘాలతో సమావేశం జరపాలని నిర్ణయించారు.

## మీ రాక మాకెంతో సంతోషం..!

- మంత్రి పొంగులేటికి ఆరెంపుల గ్రామస్తులు పూల బోకేలతో ఘన స్వాగతం



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

సర్ నమస్తే సర్... థాంక్యూ సర్ మా ఊరు వచ్చినందుకు.... అంటూ ఒక్కొక్కరూ ఒక్కో పూలబొకేతో ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామ పర్యటనకు వచ్చిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికారు. మీ రాక మాకెంతో సంతోషం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. అది చూసిన మంత్రి పొంగులేటి మీ ఆదర అభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన పలువురు లబ్ధిదారుల స్థలాలను పరిశీలించారు.

## తొమ్మిది మంది ప్రొబేషనరీ ఎస్సైలకు పోస్టింగ్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తొమ్మిది మంది ప్రొబేషనరీ సబ్- ఇన్స్పెక్టర్లకు (సివిల్) ఐదు నెలల శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లను కేటాయిస్తూ.. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ట్రైనీ ఎస్సైలుగా శిక్షణ పూర్తి చేసుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు.
బదావత్ హరి కృష్ణ - ఖమ్మం రూరల్, మెడమ్ తేజస్వర్ రెడ్డి - రఘునాథపాలెం, గడ్డాల అశోక్ కుమార్ - సత్తుపల్లి, రామాకృష్ణ పోడిలి - ఖమ్మం వన్ టౌన్ , వెంపతి పవన్- వైరా టౌన్ కొండా సురేష్ -ఖమ్మం త్రీ, భనోతు వెంకటేష్ - తల్లాడ వానంపల్లి రమేష్ - ఖమ్మం టూ టౌన్, సైని నావితా - ఖానాపురం హావేలి.

## టీఎన్జీఓస్ నూతన కమిటీకి అభినందనలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నూతనంగా ఎన్నికైన టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి బుల్లెట్ శ్రీనివాసులను మరియు ఇతర జిల్లా కార్యవర్గాన్ని సిపిఓ కార్యాలయ ఎంపీ ఎస్ఓలు మర్యాద పూర్వకంగా కలిసి అధ్యక్ష కార్యదర్శులను పూల బోకే మరియు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఎంపీఎస్వోలకు మరియు ఉద్యోగులకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు సంఘం చేసే ప్రతి కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని సూచించారు. సన్మానించిన వారిలో ఎంపీఎస్వోలు నాగేశ్వరరావు, సుమన్, తిరుపతి, సైదులు తో పాటు టిఎన్ న్యూస్ జిల్లా నాయకులు బి .శ్రీధర్ సింగ్, పెద్దినేని .రాధాకృష్ణ ,కరణ్ సింగ్, ఎర్రమళ్ళ. శ్రీనివాసరావు, అస్లాం ఈడి .సత్యనారాయణ, ముఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ప్రారంభం

- పుట్ట బంగారం ఆలయానికి తీసుకొని రాక, అఖండ దీపం వెలిగించడంతో జాతరకు అంకురార్పణ
- అమ్మవారిని దర్శించుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ల వెంకట్రావు దుమ్ముగూడెం తాసిల్దారు అశోక్
- భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

పవిత్ర గోదావరి నది తీరం దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసిన భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవములు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ జాతర మహోత్సవములు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. జాతర ప్రారంభం రోజు అయిన సోమవారం తెల్లవారుజాము రెండు గంటలకు ఆలయానికి చెందిన ఐదుగురు పెద్దలు గ్రామ పొలిమేరలలో ఉన్న అమ్మవారి చెట్టు వద్దకు వెళ్లి పూజలు నిర్వహించి పసుపు కుంకాలు సమర్పించి అమ్మవారికి ఉపవాసం పలికారు, తెల్లవారుజాము పూజారులు, పెద్దలు గంగకు (గోదావరి నది) వెళ్లి గంగాజలం తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకం జరిపి అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించారు. ఉదయం 11 గంటలకు గ్రామ నాలుగు దిక్కులకు పొలిమేరలు కట్టగా, సాయంత్రం నాలుగు గంటలకు భాజా భజం త్రీలతో డప్పు దరువులతో గ్రామ పొలిమేరలలో ఉన్న అమ్మవారి చెట్టు వద్దకు ఊరేగింపుగా వెళ్లి వెళ్లి పుట్ట బంగారం (అమ్మవారిని)ని ఆలయ లాంచనాలతో ఆలయానికి తీసుకువచ్చి అమ్మవారిని ఆలయములో ఆసిపనింపజేయగా అనంతరం ఆలయ పూజారులు కమిటీ చైర్మన్



చుక్కా గణేష్ రెడ్డి ఆలయ పెద్దలు కమిటీ సభ్యులు గ్రామస్తుల సమక్షంలో అఖండ దీపాన్ని వెలిగించారు. దీంతో అమ్మవారి జాతరకు అంకురార్పణ జరిగింది.

**అమ్మవారిని దర్శించుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్**



దుమ్ముగూడెం ముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవములు సోమవారం ప్రారంభం కాగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రవీణ దంపతులు సోమవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే దంపతులకు మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికి ఆలయానికి తీసుకువెళ్లారు ఈ సందర్భంగా గర్భగుడిలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు దంపతులు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు . అమ్మవారి అనుగ్రహం తమపై నియోజకవర్గ ప్రజలపై ఎప్పుడూ ఉండాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడిన ఆయన జాతర ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ సుజాత దంపతులు జాతర మొదటి రోజు అమ్మవారిని



దర్శించున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆలయానికి తీసుకు వెళ్ళగా వారు మొక్కలు చెల్లించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం జాతర కార్యక్రమాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఆలయ ప్రాంగణం లో కలియతిరిగిన వారు భక్తులకు అందుతున్న సదుపాయాలు, వసతులు పరిశీలించారు, భోజనశాలలో శుభ్రత పాటించాలని, ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు, పంచాయతీ పరిధి ఆధ్వర్యంలో శానిటేషన్ చేయించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చుక్క, గణేష్ రెడ్డి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**భక్తులను ఉర్రూతలు ఊగించిన డాన్స్ బేబీ డాన్స్**

ముత్యాల అమ్మవారి 23వ జాతర ఆలయ కమిటీ తొమ్మిది రోజులపాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసింది అందులో భాగంగా మొదటి రోజు బాబి ఈవెంట్స్ హైదరాబాద్ వారిచే ఏర్పాటుచేసిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం జాతరకు విచ్చేసిన భక్తులను యువతను ఉర్వతుల ఊగించింది. పసందైన పాటలకు అదిరిపోయే స్టెప్పులతో కళాకారులు డాన్సులు వేయడంతో యువత విజిల్స్ చప్పట్లతో కళావేదిక మార్మోగింది. జాతర రెండో రోజు మంగళవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మాయాబజార్ నాటకం కార్యక్రమం నిర్వహించబడుతుంది.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం: సీపీఎం

**బడ్జెట్ ప్రతులు దహనం...**

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని నిరసన వ్యక్తం చేస్తూ కాచిరాజు గూడెం సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం బడ్జెట్ ప్రతులను తగులు పెట్టారు.ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు పొన్నం వెంకటరమణ మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు,ఇద్దరు కేంద్ర సహాయ మంత్రులు ఉండి కూడా తెలంగాణకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు.తెలంగాణపై వివక్ష చూపెడుతున్న బిజెపికి రాబోయే ఎన్నికల్లో తగు రీతులో బుద్ధి చెప్పాలన్నారు.కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న మంత్రి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బడ్జెట్ పై కాంగ్రెస్ తగు



రీతులో స్పందించడం లేదని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు,రైతాంగాన్ని దెబ్బతీసేందుకు అనేక కోణాల్లో బిజెపి కుట్రలు పన్నుతుందని తెలిపారు.కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపిని ఓడించేందుకు పేదలు,మధ్యతరగతి ప్రజలు ఏకం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నం భాస్కరరావు,డివైఎఫ్ఐ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి పొన్నం మురళి,సీపీఎం నాయకులు అద్దంకి తిరుమలయ్య,యల్ది లక్ష్మాద్రి,కూసు కోటిరెడ్డి,కారుమంచి గురవయ్య,చాంద్ పాషా,నెమలి జానకి రామయ్య,యల్ది యాకయ్య,వెంకట రమణ,సల్మాన్ పాషా,హరీష్,ఏలూరు నాగేశ్వరరావు,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని అసలు కేటాయింపులే లేకపోవడం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై చూపిస్తున్న వివక్షకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శనగా వెళ్లి నిరసన తెలిపి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ.. పోలవరం మాదిరి తెలంగాణ లో సాగు నీటి ప్రాజెక్ట్ కు ప్రాధాన్యం ఇవ్వలేదు తెలంగాణ లో సాగునీటి ప్రాజెక్టులు, విమానాశ్రయాలు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ లకు నిధులు కేటాయించలేదు..కేంద్ర బడ్జెట్ తెలంగాణ పట్ల వివక్ష పూరితంగా ఉంది.. బీజేపీ పాలిత ప్రాంతాలకు ప్రాధాన్యం ఇచ్చారు.. సీఎం రేవంత్ ఢిల్లీ లో ప్రధాని కేంద్ర మంత్రులను కలసి విజ్ఞప్తి చేసినా వివక్ష చూపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్టానికి చేసిన అన్యాయం పట్ల పార్టీ పిలుపు తో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వనైనది.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్టానికి నిధులు కేటాయింపు లో ఈ రకమైన వివక్ష చూపించడం సరైనది కాదని, కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ వారి అధికారాల్లో అనుయయా రాష్ట్రాలకు ఏ విధంగా రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల రాష్ట్రాలకు వరాలు కురిపించి అదే ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రమైన తెలంగాణకు తీవ్ర అన్యాయాన్ని మిగిల్చి ఈ రకమైన వివక్ష చూపించటం తగదని అన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

- **సరస్వతీమాతకు పూజలు నిర్వహించిన చిన్నారులు**
- **చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించిన వేద పండితులు**

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సరస్వతీ మాతకు నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు వేదమంత్రాలతో చదువుల తల్లి సరస్వతీ దేవికి సాంప్రదాయబద్ధంగా, మంగళకరంగా పూజలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులందరికీ సరస్వతీ మాత దీవెనలు అందించాలని వేద పండితులు ఆశీర్వాదాలు అందించారు. వివిధ ప్రాంతాల



నుంచి వచ్చిన చిన్నారులకు వేద పండితులు శాస్త్రం ప్రకారం అక్షరాభ్యాస క్రతువును నిర్వహించారు. ఓం, శ్రీకారంతో చిన్నారుల చేత బలపంతో దిద్దించి అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. అక్షరాభ్యాసం లో పాల్గొన్న చిన్నారులకు అక్షింతలతో దీవెనలు అందించారు. అక్షరాభ్యాస క్రతువులో పాల్గొన్న చిన్నారులకు



పూజా సామాగ్రిని పాఠశాల యాజమాన్యం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వసంత పంచమి రోజున సరస్వతీ మాత పుణ్య జన్మ తిథి నిర్వహిస్తున్నామని , చదువుల తల్లి అమ్మవారి దీవెనలు విద్యార్థులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కుల సాధనే టీజీఓ లక్ష్యం: ఏలూరి

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఎస్ ఆర్ & బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల ఖమ్మంలో టీజీవో డైరీ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏలూరు శ్రీనివాసరావు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన అన్ని బకాయిలను సమస్యలను సాధించడానికి గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కట్టుబడి ఉన్నదని వివరించారు కళాశాల పూర్వ విద్యార్థి అయిన తను 1989 92 నాటి సంఘటనలను



అనుభవాలను జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు తమ అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగ వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రెటరీ డాక్టర్ పి విజయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూరంపల్లి రాంబాబు, జి సి జి టి ఏ జిల్లా అధ్యక్షులు ఎన్



మాధవరావు, పొనుగోటి రవికుమార్, కే కిరణ్ కుమార్. జి సి టి ఏ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు డాక్టర్ కే ఓంకార్, దడిగల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ ఏఎల్ఎం శాస్త్రి భానోత్ రెడ్డి, టీఎన్జీవో బాధ్యులు విజయ్ కుమా,ర్ దేవేందర్ గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపక బాధ్యులు అప్పారావు కళాశాల అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి సాదర స్వాగతం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇటీవల సంగారెడ్డిలో జరిగిన సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీ ఖమ్మంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల జిల్లా కమిటి సభ్యుల రాష్ట్రస్థాయి వర్క్‌షాపులో పాల్గొనుటకు ఖమ్మం వచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం ఆఫీసు వద్ద సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర కమిటి సభ్యులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం తెలిపారు. రాబోయే కాలంలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి ప్రజాఉద్యమాలకు సారధ్యం వహించాలని ఆకాంక్షించారు. స్వాగతం పలికిన వారిలో ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు అన్నవరపు కనకయ్య, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, బండి రమేస్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, ఎ.జె.రమేష్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, శెట్టి వెంకన్న, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, బండి పద్మ, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ఉభయ జిల్లాల జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు అనేక సామాజిక సంఘాల నాయకులు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి వినతిపత్రం



**కొణిజర్ల, కెరటం న్యూస్**

సీపీఎం తెలంగాణ నూతన రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి గ్రామీణ వైద్యులు సోమవారం సీపీఎం కార్యలయంలో కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జాన్ వెస్లీ తో ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడారు. గత సంవత్సర కాలంగా తమపై టిజిఎంఎసీ ఎన్ఎంసీ లు సంయుక్తంగా దాడులు చేసి కేసులు పెడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఆర్ఎంపిలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ లు చేతులు దులుపుకున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తమను విస్మరించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి పట్టించుకోవడం లేదన్నారు. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ అండగా నిలవాలని కోరారు.నూతన రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికైన జాన్ వెస్లీ కి ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కమిటీ నుంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా టౌన్ నాయకులు మాధవరెడ్డి షేక్ నాగుల్ మీరా వడ్డెబోయిన శ్రీనివాస్ రావు జి రామారావు పాషా గోపాల్ ఖధీర్ అజయ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.